ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం । 9 । మే । 2024
పేజీలు: 9

## రోడ్డు షోని విజయవంతం చేయండి

కార్యకర్తలకు పిలుపునిచ్చిన నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి



7

# మిగిలింది మూడు రోజులే..



**ప్రచారానికి దగ్గర పడుతున్న గడువు**

**ఆఖరి అస్త్రాలను సంధిస్తున్న అభ్యర్థులు**

**ఎదుటి పక్షం ఓట్లకు గండి కొట్టే వ్యూహాలు**

నిడమనూరు, మే 08(ప్రజాజ్యోతి):ఎన్నికల సమరంలో అసలు సిసలైన అంకం మొదలైంది. ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడటంతో ప్రధాన పక్షాలకు చెందిన అభ్యర్థులు ప్రచారానికి పదునెక్కిస్తున్నారు. ఆఖరి అస్త్రాలను సంధిస్తున్నారు. ఈ నెల 13వ తేదీన పోలింగ్ ఉండటంతో ప్రచార పర్వానికి కేవలం ఐదురోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇదే అదునుగా అభ్యర్థులు ఎత్తుగడలతో కూడిన వ్యవహారాల్ని లోలోపల అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో కీలక నేతల ద్వారా వీలైనన్ని ఓట్లును రాబట్టుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలో అగ్రనేతల ప్రచారాలు, ముఖ్య నాయకుల రోడ్లు జోరుగా ఓటర్లను ప్రభావితం చేసేలా కార్యక్రమాల్ని నిర్వహించి ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటు బ్యాంకును వదిల పరుచుకునేలా మూడు ప్రధాన పార్టీల తరపున బరిలో నిలిచిన అభ్యర్థుల పోటాపోటీ తీరును చూపిస్తున్నారు. ముఖ్యంగా తెరవెనుక చక్రం తిప్పుతున్నారు. ప్రత్యర్థి పార్టీల నుంచి వీలైనన్ని ఎక్కువ ఓట్లను కొల్లగొట్టేలా వ్యూహాలను రూపొందిస్తూ పక్కాగా ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ బూతుల వారీగా భారీ వ్యత్యాసం ఉన్నచోట ప్రత్యేకమైన దృష్టి సారిస్తున్నారు. ఎక్కడ ఎక్కువ మొత్తంలో తమకు అనుకూలంగా ఓట్లు రావాలంటే అక్కడి గ్రామ, మండల స్థాయి నాయకులను ఎలా ప్రభావితం చేయాలనే తీరుపై సమాలోచనలు చేస్తున్నారు. సామాజిక తరగతుల వారీగా ఓట్లు రాబట్టుకునే క్రమంలో అందుకు తగిన వ్యక్తుల్ని గుర్తిస్తూ వారితో మంతనాలు

..మిగతా 2లో



# చల్లబడ్డ వాతావరణం

**వర్షం ప్రభావంతో ఉపశమనం పొందిన ప్రజలు**

**ఉదయం ఎండ వేడిమి... సాయంత్రం చల్లని వాతావరణం**

నిడమనూరు,మే 08(ప్రజాజ్యోతి): "వర్షం కారణంగా జిల్లా వ్యాప్తంగా గత రెండు మూడు రోజులుగా వాతావరణం చల్లబడింది"... మరో రెండు రోజుల పాటు తుఫాన్ తీవ్రత ఉండటంతో జిల్లా వాసులు కొంత ఉపశమనం, ఊరట చెందుతున్నారు. ఉదయం వేళలో ఉక్కపోత, సాయంత్రం వేళలో వాతావరణం చల్లబడటంతో జనం ఉబ్బరీతతో ఇబ్బందులు పడినా కానీ సాయంత్రం వేళల్లో వాతావరణంలో వచ్చిన మార్పులతో చల్లదనాన్ని ఆస్వాదిస్తున్నారు. అసలైతే వేసవి కాలంలో ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వాతావరణం వేడిగా ఉండటం, వడగాల్పులు రావడంతో ప్రజలు ఇళ్లల్లో ఉండ లేక చెట్ల నీడను ఆశ్రయిస్తారు. అయితే ఈ ఏడాది ఎండలు విపరీతంగా ఉన్నా కానీ అదే స్థాయిలో వర్షం, వాతావరణం

..మిగతా 2లో

## యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర కీలకం

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

2



## బిజెపితోనే పేదలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు

ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



2



# మిగిలింది మూడు రోజులే..

మొదటి పేజీ తరువాయి...

సాగిస్తున్నట్లు సమాచారం. ఇందుకు ఆయా చోట్ల నాయకులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. తక్కువ సమయం ఉండటం వల్ల కీలకంగా మార్చుకొని గ్రామస్థాయిలో పట్టున్న నాయకులను మరింత చురుకుగా ఈ ఎన్నికల్లో వ్యవహరించేలా చూసుకుంటున్నారు. ఇప్పటి వరకు రోడ్ షోలు, సభలు, సమావేశాలతో కనిపించిన ఎన్నికల సందడిలో ఇకపై కొత్త పంధా కనిపించనుంది.మండల,గ్రామ స్థాయిలో ప్రభావాన్ని చూపే నాయకులకు ఎంతో కొంత నగదు ముట్ట చెప్పే ప్రయత్నం, జరుగుతున్నట్లు తెలుస్తుంది, మండల స్థాయి నాయకులపైనే అన్నీ పార్టీలు అభ్యర్థులు భారీగా ఆశలు పెట్టుకున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా చూడటంతో పాటు వీలైనన్ని ఎక్కువ ఓట్లు తమకు పడేలా చూడమని తగు ఆదేశాలిస్తున్నారు.మీ కీలకమైన సమయంలోనే ప్రతి నిమిషాన్ని వృధా చేయకుండా విస్తృతంగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వినియోగించేలా శ్రేణులు సిద్ధంగా ఉన్నారు. కొత్త ఓటర్లతోపాటు యువత ఓట్లను రైతుల ఓట్లను సంపాదించేలా ఎవరికి వారుగా ప్రయత్నాన్ని ముమ్మరం చేస్తున్నారు.

# గుండా. మధుసూదన్ చౌదరికి బెస్ట్ డిస్టిక్ ప్రెసిడెంట్ అవార్డు



కోదాడ టౌన్ మే 8 (ప్రజా జ్యోతి): దేశ సరిహద్దులో సైన్యంలో పనిచేసే పదవి విరమణ అనంతరం దేశం కోసం ఉన్నతమైన భావాలు కలిగి సైనికుల కుటుంబాలకు అందిస్తున్న సహాయ సహకారాలను గుర్తించి ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కోఆర్డినేటర్ గుండా. మధుసూదన్ చౌదరికి బెస్ట్ డిస్టిక్ ప్రెసిడెంట్ అవార్డు ను అందుకున్నారు.బుధవారం జరిగిన కార్యక్రమంలోహాజాతీయ అధ్యక్షులు జె. ఎస్. శంకర్ పంపించిన అవార్డు, ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ ఉజ్జిని. రవీందర్ రావు చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఐ. వి.ఓ బలోపేతానికి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కాగా వారికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్, ఉమెన్ వింగ్,వాసవియూత్ క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# చల్లబడ్డ వాతావరణం

మొదటి పేజీ తరువాయి...

చల్లబడటంతో ఈ వారం రోజులుగా జిల్లా ప్రజలు ఒకింత ఊరట చెందుతున్నారనే చెప్పాలి.

**జోరందుకున్న వ్యాపారాలు...**

ఎండ వేడిమి కారణంగా ప్రజలు బయటికి వచ్చేందుకు జంకుతుండటంతో చిరు వ్యాపారులతో పాటు వస్త్ర దుకాణాలు, ఇతర షాపుల యజమానులు గిరాకీలు లేక నిరాశ చెందుతున్నారు. అయితే ఈ వారం రోజులుగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు షాపింగ్లు, ఇతర వస్తు సామాగ్రి కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. ఎండ వేడిమి లేకుండా కూల్ కూల్ వాతావరణం ఉండటంతో చిన్నాపెద్దా అంతా కలిసి షాపింగ్లకు వస్తున్నారు. అదే విధంగా శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ పాటు హోటళ్లలో ప్రజలు భారీగానే ఎగబడుతున్నారు.

**ఉదయం ఎండ వేడిమి... సాయంత్రం చల్లని వాతావరణం**

ప్రతీ ఏడాది కంటే ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువ ఉండటం.40 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోయారు. అయితే వాతావరణ శాఖ కూడా ప్రజలకు సూచనలు చేసింది. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనుందని ముందుగా హెచ్చరికలు జారీ చేయడంతో జనం ఎండల నుంచి కాపాడుకునేందుకు జంకుతున్న తరుణంలో తుఫాన్ కారణంగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు మరింత ఉపశమనం పొందారు. ఉక్కపోతతో ఇబ్బందులు పడిన జనం సాయంత్రం వేళల్లో ఉపశమనం పొందుతున్నారు. అయితే వర్షంతో పాటు ఈదురు గాలులు బలంగా వీచడంతో చెట్లకొమ్మలు విరిగి పడటం, విద్యుత్ స్తంభాలు తెగిపడటంతో చాలా వరకు గ్రామాలు అంధకారం అలముకున్నాయి. అయితే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టి వెంటనే ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు.

# యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**



హాలియా,మే8(ప్రజా జ్యోతి) : జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపులో కీలకంగా ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. బుధవారం హాలియా పట్టణంలో నల్లగొండ పార్లమెంట్ స్థాయి యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఐదు రోజులు ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేసి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు.కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించండి. ప్రతిక్షణం మీ కోసం పనిచేస్తానని రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. పదేళ్లపాటు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి తీరుతుందని చెప్పారు.మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండేటి మల్లయ్య,పున్నా కైలాష్ నేత,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, యడవల్లి నరేందర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కోర్ర రామ్ సింగ్ నాయక్,నాగార్జునసాగర్ ఇంచార్జ్ లక్ష్మి,నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు జహంగీర్,శివాజీ నాయక్ మండల యూత్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు మాదిగ,విజయ్ కుమార్ గౌడ్, జగదీష్ రెడ్డి,అంజి,ముని నాయక్, వినయ్,శ్రీకాంత్ ముదిరాజ్,సురేష్, హనుమంత రెడ్డి,దిలీప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, శ్రీనివాసరాజు,మహేష్,శ్రీకాంత్, కోటేష్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు

**ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**



మఠంపల్లి మే 08 ప్రజా జ్యోతి : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం సూర్య పేట జిల్లా మఠంపల్లి మండలంలో నల్గొండ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో విఫలమైందని,బిఆర్ఎస్ పార్టీ చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. నాకు అవకాశం ఇస్తే పరిశ్రమలో 50వేల ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేస్తానని, మఠంపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు,



ప్రతి మహిళకు విశ్వకర్మ పథకాలు అందేలా మరియు గృహ నిర్మాణానికి సహ సహకారాలు అందిస్తానని చెప్పారు. 600 వందల సంవత్సరాల పెండింగ్లో ఉన్న అయోధ్య రామ మందిరం నిర్మాణం నరేంద్రమోదీ నిర్మించారని, ప్రపంచ మొత్తం మోదీని గుర్తించిందని, దేశం బాగుందంటే అది మోదీ పుణ్యం అని అన్నారు.మూడో సారి నరేంద్రమోదీ ప్రధాన మంత్రి అవుతారని దీమా వ్యక్తం చేశారు. అలాగే మిర్యాలగూడ నుంచి జగ్గయ్యపేట వరకు ప్యాసింజర్ రైలు కోసం పోరాడతానని చెప్పారు. పేదల కోసం పార్లమెంట్లో పోరాడతానని మఠంపల్లి, హుజూర్నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని స్థానిక నాయకుడిగా నన్ను ఆశీర్వదించి ప్రతి ఒక్కరూ కమలం గుర్తు పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, హుజూర్ నగర్ నియోజకవర్గం బిజెపి కోఆర్డినేటర్ రమావత్ నరి నాయక్, బిజెపి గిరిజన మోర్చా హుజూర్ నగర్ నాయకులు బానోతు బాలు నాయక్, గుర్రం మట్టా రెడ్డి, మన్నెం శేషి రెడ్డి, రంగా నాయక్,పుల్లయ్య, శివాజీ, మండల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఇండియా కూటమి గెలిస్తేనే దేశానికి రక్ష

**రఘువీరా రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి**



మిర్యాలగూడ, మే 08( ప్రజా జ్యోతి ): ఇండియా కూటమి అభ్యర్థులు గెలిస్తేనే దేశానికి రక్షా అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను సంపదను బడా బాబులకు దోచి పెడుతున్నాడని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు. మూడోసారి మోడీ గెలిస్తే దేశాన్ని అమ్మేస్తాడని దేశ పరిరక్షణ కోసం బిజెపి, మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని మూడు విడుతల పోలింగ్ లో బిజెపికి సీట్లు తగ్గుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారని చెప్పారు. బిజెపి ఓడిపోతుందని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. ఇండియా కూటమికి ప్రజల ఆదరణ పెరుగుతుందని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంటుకు పంపాలన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలు గడపగడపకు వెళ్లి ఇండియా కూటమి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు.జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లి చైతన్యపరచాలన్నారు. ఈనెల 11న అన్ని మండల కేంద్రాలలో రఘువీర్ రెడ్డి గెలుపు కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహి%ి%చాలని కోరారు. 19న సుందరయ్య వర్ధంతి ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, గాదె పద్మ, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, వరలక్ష్మి, పరుశురాములు, ఎండి అంజాద్, పాదూరి శశిధర్ రెడ్డి, నాయకులు ఊర్మిల,పిల్లుట్ల సైదులు, రొండి శ్రీనివాస్, గోవర్ధనా, సత్యనారాయణ రావు, పాల్వాయి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రామమందిరం, భారతమాతపై అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ విహెచ్‌పి నిరసన

మిర్యాలగూడ, మే 08, (ప్రజాజ్యోతి):అయోధ్య రామ మందిరం అక్షింతల పంపిణీ, భారత మాత పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అద్దంకి దయాకర్ ఇటీవల చేసిన అనుచితమైన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో నిరసన చేపట్టారు. సాగర్ రోడ్డులో ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వి హెచ్ పి నల్లగొండ విభాగ్ కార్యదర్శి గంజి సుధాకర్ మాట్లాడుతూ విదేశాలకు అమ్ముడుపోయిన కాంగ్రెస్ పార్టీలో ఉన్న రేవంత్ రెడ్డి భారత మాతను విమర్శించడం సరికాదన్నారు. విదేశీ మతాల మత్తులో ఉన్న అద్దంకి దయాకర్ హిందూ ధర్మాన్ని, హిందువులు ఆరాధ్య దైవంగా భావించే శ్రీరాముడు సీతాదేవిలపై అవమానకరంగా మాట్లాడటం హిందువుల మనోభావాలను దెబ్బతీయటమేనని అన్నారు. ఇలాంటి విద్వేషపూరితమైన మాటలు మాట్లాడిన అద్దంకి దయాకర్ పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ వన్ టౌన్ సిఐ కి, మిర్యాలగూడ ఆర్ డి ఓ కి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నగర ప్రముఖ్ నవీన్, తల్లం వెంకన్న, నాంపల్లి రామ్ కుమార్, రాపర్తి శ్రీనివాస్, మహేందర్, సతీష్, హనుమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సీతారాం రెడ్డి, సత్య ప్రసాద్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ ఎంపీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

కోదాడ టౌన్ మే 8 ( ప్రజా జ్యోతి): కోదాడ : ఆర్ ఎంపీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆర్ఎంపీల సంఘం మండల అధ్యక్షులు భూతం శ్రీనివాస్ తో పాటు పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఆర్ఎంపీ, పీఎంపీ లకు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు మధ్యలో నిలిచిపోయిన ట్రెనింగ్గను తిరిగి ఏర్పాటు చేయించాలని, ఆర్ఎంపీలపై జరుగుతున్న దాడులపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీల క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే. వెంకటప్పయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ రవిబాబు, ఆయా మండలాల అధ్యక్షులు ఉపేందర్, కాంతారావు, శ్రీశైలం, నవీన్. భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి - ఆర్ఎం శ్రీదేవి

మిర్యాలగూడ, మే 08, ( ప్రజా జ్యోతి ): ఉద్యోగులు విధి నిర్వహణ తోపాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని కాపాడుకోవాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి అన్నారు. బుధవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ రెండో విడత కార్యక్రమం లో డిప్యూటీఆర్ ఎం లు మాధవి, శివశంకర్ లతో కలిసిపాల్గొన్నారు.ఉద్యోగులందరికీ వైద్య పరీక్షలనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబం కాని, పనిచేసే సంస్థ కానీ చక్కగా పనిచేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ఉత్సాహంగా పనిచేయటం వలన డిపో కి ఆదాయం పెరుగుతుందని అన్నారు. ఏ ఉద్యోగికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా నిపుణులైన డాక్టర్ల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని, సమస్య ఎంత పెద్దదైన సంస్థ అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, సీఐ భారతి భాయి, యాదగిరితదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అభ్యర్థి చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

**సీనియర్ నాయకులు ఆబెద్ అలీ**



భువనగిరి,మే 8 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ లో,జూనియర్ కళాశాల లో మరియు,హొటల్ ల్స్ లో పలు వార్డుల్లో ని ప్రజలను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు ఆబెద్ అలీ మరియు ఇతర నాయకులతో కలిసి ఓట్లను, అభ్యర్థించిన,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ,బి ఆర్ ఎస్ రెండు ఒక్కటేనని బీజేపీ పార్టీ మతతత్వ రాజకీయాలకు పాల్పడుతుందని రాబోయే రోజుల్లో ఎస్సి,ఎస్టీ,బీసి మైనారిటీ రిజర్వేషన్ లను తొలగిస్తామని చెప్పడం జరిగిందని అటువంటి మతతత్వ పార్టీలను ఓడించి తెలంగాణ బిడ్డగా తన చేతి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు.



అదే విధంగా సీనియర్ నాయకులు ఆబెద్ అలీ మాట్లాడుతూ అప్పటి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించిందని దానితో ముస్లిం మైనారిటీ లు ఎందరో డాక్టర్లు ఇంజనీర్ అయ్యారని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారని గుర్తు చేసారు బీజేపీ కేవలం హిందూ ముస్లిం తప్ప వేరే అభివృద్ధి చేయలేదని అటువంటి మతతత్వ బీజేపీ ని ఓడించి కేంద్రం లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేయాలనీ భువనగిరి ఎంపీ గా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఎంపీ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామలను భారీ మెజారిటీతో గెలిపించండి

**పార్లమెంట్ ఇంచార్జ్ జమాల్ షరీఫ్**

భువనగిరి,పార్లమెంట్ మే 8 (ప్రజాజ్యోతి): భువనగి పార్లమెంట్ పరిధిలో పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ముస్లిం మైనారిటీ లను మరియు ఇతర మతస్తుల,ప్రజల వద్దకు వెళ్లి రానున్న లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల,కిరణ్ కుమార్ రెడ్డి చేతి,గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించిన భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ జమాల్ షరీఫ్ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతతత్వ పార్టీ ఎస్సి,ఎస్టీ బీసీ,మైనారిటీ ల రిజర్వేషన్ తొలగిస్తామని బాహాటంగా చెబుతుందని,అలాగే రాష్ట్రం లో సీ,ఏ,ఏ, ఎన్ ఆర్ సీ అమలు చేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.అలాగే బీజేపీ,బి ఆర్ ఎస్ రెండు ఒక్కటే నని మత, రాజకీయాలకు పాల్పడే బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీ ని బొందపెట్టి, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ, అమలు చేస్తున్న 6గ్యారంటీ ల ఉచిత పథకాలను, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అలాగే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ వస్తే ఇంకా మరిన్ని,ఉచిత పథకాలు వస్తాయని,ఇవన్నీ అమలు కావాలంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపిం చాలని కోరారు.







## కోదాడ మండల కార్పెంటర్ యూనియన్ సమస్యలు పరిష్కరిస్తాం ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి


కోదాడ టౌన్ మే 8 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని స్థానిక డి కోదాడ మండల కార్పెంటర్ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపు భాగంగా మండల కార్పెంటర్ యూనియన్ భవనమును పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలు యూనియన్ కొత్త బిల్లింగ్ స్లాపు మరియు విశ్వబ్రాహ్మణ స్వసనవాటిక విశ్వబ్రాహ్మణులకు కార్పెంటర్స్ కి సొంత ఇల్లు ఇప్పిస్తామని అన్నారు

## కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**మండలంలో వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల దగ్గర ప్రచారం చేసిన బిఆర్ఎస్ మండల నాయకులు**



మఠంపల్లి మే 07 ప్రజా జ్యోతి: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండల నాయకులు అన్నారు.బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ మండల పరిధిలోని మఠంపల్లి,గుర్రంబోడు, భీల్య నాయక్ తండా గ్రామాల్లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి కలిసి ఉపాధి హామీ కూలీలతో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ ఉద్దెర మాటలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.రైతులకు బోనస్ ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొఖం చాటేసిందన్నారు.మహిళలకు ఇస్తామన్న రూ.2500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తిండిపోలు రామచంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్, పిఏసీఎస్ జిల్లా డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, ఆరాల నాగరాజు, ఆరాల వీరస్వామి,పోతబత్తిని శ్రీనివాస్, గుర్రంపోడు గ్రామ శాఖ అధ్యక్షుడు గుడియా నాయక్, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలి

**యాదాద్రి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టరు హనుమంతు కే.జెండగే**





భువనగిరి,రూరల్ మే 8 (ప్రజాజ్యోతి): బుధవారం నాడు రాయగిరిలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డుతూ.ఈనెల 13న ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించు కోవాలని ప్రశాంతంగా,పారదర్శకంగా ఓటు వేసే ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని,ఓటు వేయడం మన బాధ్యత అని, అలాంటి బాధ్యతను విస్మరించవద్దని కోరారు.ఎన్నికల కమీషన్ పోలింగ్ రోజున పోలింగ్ సమయం ఒక గంట అదనంగా పొడిగించడం జరిగిందని, ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాం గులకు కోసం వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మెడికల్ కిట్లతో,ఓఆర్ఎస్ ప్యాకెట్లతో,త్రాగునీరు, నీడ కోసం టెంట్లు,టాయ్లెట్స్ వసతులు కల్పించడం జరిగిందని,తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నదని,ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, మద్యం,డబ్బులు, తదితర బహుమతులు ఇవ్వజూపినా, ఎన్నికల నిబంధనలను అతిక్రమించినా "సి" విజిల్ యా ప్ ద్వారా,అలాగే 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, అది తమ బాధ్యతగా గుర్తించాలని,ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి స్థాయిలో పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేశామని, ఎలాంటి భయాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమలో రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,అడిషనల్ డిసిపి లక్ష్మి నారా యణ,ఏసిపి రవి కిరణ్ రెడ్డి,సిఐ ప్రభాకరరెడ్డి, ఎస్ హెచ్ ఓ సంతోష్, సిఐఎస్ఎఫ్,ఏఆర్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో గడప గడప సంక్షేమం

**బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ని గెలిపించాలి**

**సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి**

చౌటుప్పల్ మే 8 ( ప్రజా జ్యోతి ) బీఆర్ఎస్ పాలనలో గడప గడపకు సంక్షేమం అందిందని దేవలమ్మ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బిఆరెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో గడప గడపకు ప్రచారం చేపట్టారు.గడప గడపకు తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనుప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటువేసి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, తొర్పునూరి బాలరాజ్ గౌడ్, కొండ విజయ్, మాల్కాపురం లింగస్వామి పాక రాము,ఏచూరి నరసింహ,బొమ్మ కిష్టయ్య, జెనిగల నరసింహా,బొమ్మ రాములు, సాయిని శంకర్, వడ్డేపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ యుఐ పట్టణ కార్యదర్శిగా షేక్ ఆబేద్ నియామకం



భువనగిరి,మే8 ప్రజాజ్యోతి : ఎన్ ఎస్ యు ఐ,భువనగిరి పట్టణ,కార్యదర్శిగా షేక్ ఆబేద్ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు, మంగ ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు,ఎండీ.షరీఫ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆబేద్ మాట్లాడు తూ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు జిల్లా,అసెంబ్లీ పట్టణ,కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.అదే విధంగా ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

చౌటుప్పల్ మే 8( ప్రజా జ్యోతి ) భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చెప్పటారు. అంతకు ముందు స్థానిక రామాలయంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమనికి దేవలమ్మ నాగారం ఎన్నికల ఇన్చార్జ్ సిద్దిపేట శేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలతో కూడిన గ్యారంటీ కార్డులను ప్రజలకు అందజేశారు.చెయ్యి గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో దేవలమ్మ నాగారం ఎన్నికల ఇన్చార్జి సిద్దిపేట శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సురుగు రాజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి, వడ్డేపల్లి బుచ్చయ్య,పందుల నగేష్ గౌడ్, ఆది మహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్ గౌడ్, రామాలయం చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా,రసాల జంగయ్య,మాజీ ఎంపీటీసి మాల్కాపురం నరసింహ,బొమ్మ మైసయ్య, బొమ్మ యాదయ్య,బొమ్మ నర్సింహా,జక్క యాదిరెడ్డి, కొండ గణేష్,పన్నాల రాజు రెడ్డి,దోనూరి వెంకట్ రామ్ రెడ్డి,ఆదిమూలం శ్రీనివాస్, బొమ్మ తిరుమల్లేష్, బొమ్మ రాములు,చీమర్ల లింగస్వామి,ఉదరి రమేష్,బొమ్మ బిక్షం, బొమ్మ సాలయ్య,చీమకండ్ల సాయి, బిట్టు రాము,బొమ్మ లింగస్వామి, పులిగిల్ల రాము పడమటి శివ రెడ్డి, బూసిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# భువనగిరిలో సీపీఎం విజయం తథ్యం

**సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా**





భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి): భువనగిరి నియోజకవర్గంలో ఎంపీ ఎన్నికల్లో సీపీఎం విజయం తథ్యం అని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా అన్నారు. భువనగిరి పార్లమెంట్ సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్ గెలుపును కాంక్షిస్తూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా హాజరై ర్యాలీలో పాల్గొనడం జరిగింది. అనంతరం జరిగిన ప్రసాదం విష్ణు అధ్యక్షతన సభ జరిగింది. ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ చైతన్యవంతమైన ప్రాంతమని ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ అన్నారు. అదే స్ఫూర్తితో బిజెపిని గద్దె దించే బాధ్యత మన అందరిదని అన్నారు. వంటగ్యాస్ ధర 400 నుండి 1100 వరకు పెంచారని ఎన్నికలు వస్తున్నాయని కాస్త ధరను తగ్గించారు మహిళ కార్మికుల స్థితిగతులు మరింత దారుణంగా పెరిగిందని కార్మిక వర్గం పై బిజెపి యుద్ధం చేస్తుందని బిజెపి 10 ఏళ్ల పాలనలో లక్ష మంది పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక అడుగు కూడా ముందుకు వేయలేదని వామపక్షాలు పార్లమెంటులో యూపీఏ కు మద్దతు ఇవ్వడం ద్వారా మహాత్మ గ్రామీణ జాతి ఉపాధి పథకాన్ని సాధించుకున్నామని అలాంటి చట్టాన్ని ఎత్తివేయడం కోసం బిజెపి అనేక ప్రయత్నాలు చేస్తుందని అందుకే బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. మతం పేరుతో రెచ్చగొట్టే ఉపన్యాసాలను వారు చేస్తున్నారని అన్నారు మతోన్మాద బీజేపీ పార్టీని ఓడించి ప్రజా గొంతుక నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పార్లమెంటులో మన గొంతును సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిని ఓట్లు వేసి పార్లమెంటుకు పంపిస్తే నిత్యం ప్రజా సమస్యలపై కార్మిక విద్యా వైద్య రంగ సమస్యలపై నిరంతరం పార్లమెంటులో గొంతును వినిపిస్తూ మన సమస్యలు పరిష్కారం దిశగా ఉంటుందని అందుకే సిపిఎం పార్టీ అభ్యర్థి బోనగిరి పార్లమెంటు నుండి పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, వెంకటేశు కూరపాటి రమేష్ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పట్టణ కార్యదర్శి కార్యదర్శి కోడే బాల నరసింహ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోటా రామచంద్ర రెడ్డి మంచాల మధు గూడూరు బుచ్చిరెడ్డిపట్టణ మండల కమిటీ సభ్యులు బిక్షపతి లక్ష్మయ్య జగన్ మల్లారెడ్డి కోట రమేషు లలయా సాయినాథ్ గూడూరు రాంరెడ్డి సత్తయ్య సత్తిరెడ్డి కుంభం జనార్ధన్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతన్నకు నష్టము



తుర్కపల్లి మండలం, మే 08 (ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులు పూర్తిగా నష్టపోతున్నారని తుర్కపల్లిమండల భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బంది రాలేదని, ధాన్యం వెంటనే కొనుగోలు చేసేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయక ప్రభుత్వం గత మూడు రోజుల నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిసినా కూడా వడ్ల కొనుగోలును వేగవంతం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు నష్టం వాటిల్లకుండా వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరినాయక్ ,మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ సీతరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి విజయం ఖాయం

**బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం**

భూదాన్ పోచంపల్లి, మే 08 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో బిజెపి విజయం ఖాయం అని బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని కనుముక్కుల గ్రామంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బిజెపి శ్రేణులు ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం సురికంటి రంగారెడ్డి మండల అధ్యక్షుడు గుండ్ల రాజు యాదవ్, బైరు వెంకటేష్ గౌడ్, మేకల చొక్కా రెడ్డి దోసపాటి అంజయ్య, కొత్త నవీన్ భాను, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అహంకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ బుద్ధి చెప్పాలంటే కంచర్ల కృష్ణారెడ్డిని పార్లమెంటు పంపాలి

**పార్టీలు మారిన దొంగలకు బుద్ధి చెప్పాలి**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

కొండ మల్లేపల్లి మే 08 ప్రజా జ్యోతి: అహంకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ కి బుద్ధి చెప్పాలంటే కంచర్ల కృష్ణారెడ్డిని పార్లమెంటు పంపాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. బుధవారం రోజు కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృపా ఫంక్షన్ హాల్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చాక అంతా రివర్స్ గేర్ లో పోతున్నాయి అని, కల్యాణ లక్ష్మి చెక్కులు, కేసీఆర్ కిట్స్ బంద్ అయ్యాయి అని ఆయన తెలిపారు. 24 గంటల కరెంటు బంద్, తాగు నీటి కొరత వచ్చింది అని అన్నారు. తులం బంగారం జాడే లేదని, చేతగాని ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసింది అని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలి అని వారు కోరారు. ఈ సమావేశంలో పార్లమెంటు ఎన్నికల సమన్వయ కర్త మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, టీవీఎన్ రెడ్డి, కేసాని లింగా రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తులసిరామ్, రమావత్ శ్రీను, సత్యం, వెంకటయ్య, పాండు, సైది రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# రఘువీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మాజీ సర్పంచ్ సుజాత సక్రు నాయక్**



మఠంపల్లి మే 07 ప్రజా జ్యోతి: నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాల్వపల్లి తండా మాజీ సర్పంచ్ సుజాత సక్రు నాయక్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాలపల్లి తండా గ్రామంలో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై తమ అమూల్యమైన ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు పాడి ఆవు మృతి

చౌటుప్పల్, మే 8 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం లో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి రైతు దేశట్ల యాదగిరి తండ్రి జంగయ్య చెందిన పాడి ఆవు మృతి చెందింది. ఆవు



మృతితో రూ.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. రైతు దేశట్ల యాదగిరిని ప్రభుత్వం ఆదుకోవాలని దేవలమ్మ నాగారం ఎంపీటీసీ సురుగు రాజమ్మ, శ్రీ అది మహ విష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్ గౌడ్,రసాల జంగయ్య, రామాలయం చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్తా,పన్నాల రాజు రెడ్డి,సిద్దిపేట శేఖర్ రెడ్డి,జక్క సుధాకర్ రెడ్డి, పందుల నాగేష్, ఉదరి రమేష్ లు కోరారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

మునగాల మే 8 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని బరాకతి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగుల కృష్ణవేణి – నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోదాటి వెంకటయ్య లు టిఆర్ఎస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల నాగేశ్వరరావు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో ఉండి బరాకతి గూడెం గ్రామానికి ఎలాంటి అభివృద్ధి చేయలేకపోయామని ఆ కారణంగానే పార్టీకి రాజీనామా చేస్తున్నామని, ఏ పార్టీలో చేరదామనేది భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని ఆయన అన్నారు.



# కరివిరాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

నడిగూడెం ,మే 8 ,ప్రజా జ్యోతి: మండలంలోని కరివిరాల గ్రామం నుండి గ్రామశాఖ అధ్యక్షులు మీడిదొడ్డి శ్రీను ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీలను అందరికీ అందేలా కృషి చేస్తానని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు పని చేస్తానని తెలిపారు. అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరినందుకు కార్యకర్తలను అభినందించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ,ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రణబోతు రామ్ రెడ్డి




రమాదేవి ,హసన్ మియా ,మాజీ వార్డ్ నెంబర్, ఆవల ఉప్పయ్య మాజీ వార్డ్, గోపి మాజీ వార్డ్ నెంబర్, పాతకోట నాగేశ్వరరావు, లాలు ,పాతకోట్ల నరసయ్య




లచ్చిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మారోజు చంద్రమౌళి, మాజీ వార్డ్ నెంబర్ సైదులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# కబ్జా దారులు, అక్రమంగా మట్టి తరలిస్తున్న వారి నుండి చెరువును కాపాడాలంటూ ఆర్‌డిఓకు వినతి

మిర్యాలగూడ, మే 08, ( ప్రజా జ్యోతి ): ఒకవైపు కబ్జాలతో నానాటికి కుంచించకపోతున్న చెరువులో.. మరోవైపు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తోడేస్తుండటంతో తమ జీవనోపాధి కోల్పోయే దుస్థితి ఉందంటూ మత్స్య సహకార సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అడవిదేవులపల్లి మత్స్యకార సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు చెన్నబోయిన సైదయ్య, నల్లగొడుగు శంకర్లు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉన్న భాస్కర రావు చెరువు సువిశాల విస్తీర్ణంతో నిండుగా సముద్రాన్ని తలపించేలా ఉండేదని, కానీ అనేక ఏండ్లుగా కొందరు విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడుతుండటంతో చెరువు కాస్త కుంటని తలపించేలా కుంచించుకుపోయిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ చెరువును నమ్ముకుని



సుమారు 100 మత్స్యకార కుటుంబాలు గ్రామంలో ఉన్నాయని అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో విచ్చలవిడిగా కబ్జాలకు గురవుతుందని ఆరోపించారు. గత కొద్ది రోజులుగా కొందరు నిబంధనలకు విరుద్ధంగా జెసిబి లు పెట్టి ఇష్ట రాజ్యాంగ మట్టిని అక్రమంగా తోడేస్తూ ఇటుక బట్టీలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఇష్టారాజ్యంగా చేసిన గుంతలతో తాము చేపల వేట నిర్వహించే సమయంలో



ప్రమాదాలకులోను అయ్యే ప్రమాదం ఉందనిఆందోళన వ్యక్తం చేశారు. రేయింబవళ్ళు నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బిళ్ళ కంటి అంజనేయులు , కోశాధికారి బిళ్ళ కంటి లాలమ్మ, మర్రి శ్రీను,గొడుగు సైదయ్య,పోతుల అంజి ,బిళ్ళ కంటి పద్మ, చెన్నబోయిన నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# బావ గెలుపు కోసం మరదలి ప్రచారం

మిర్యాలగూడ, మే 08, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కుటుంబ సభ్యులు కూడా రంగంలోకి దిగుతున్నారు. నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం... ఆయన మరదలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సతీమణి రమాదేవి బుధవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ యువ నేత నల్లమోతు సిద్ధార్థ తో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బైరం సంపత్, కొర్రపిడిత సైదులు,సాయన్న గౌడ్,సుబ్బారావు,జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి షోయబ్, ఎంపీటీసీ వీరా నాయక్, మల్లారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రచారం

## రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



కొండ మల్లేపల్లి, మే 08, ప్రజా జ్యోతి: నల్గొండ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల్లో భాగంగా కొండ మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కొండ మల్లేపల్లి పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి అని నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపాలి అని, రఘువీర్ ని గెలిపించడం ద్వారా జిల్లా లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసుకోవచ్చు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదల సంక్షేమం సాధ్యం అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధార్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమాన్ రెడ్డి, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్, శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యం.ఏ. ఖైసర్ ఖాన్, మహిళల కాంగ్రెస్ నాయకురాలు వెంకటమ్మ, కలమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, నాయిని ప్రభాకర్ రెడ్డి, లింగయ్య, వరికుప్పల శ్రీను, బొడిగా శంకర్, కాశయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, కోడిదల వెంకటయ్య, ఎలిమినేటి సాయి, శ్రీను, కర్ణకంటి కిరణ్, బుడిదా మల్లేష్, కొండల్, జై శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇండియా కూటమి అభ్యర్థి రఘువీరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



పల్లె వెంకటరెడ్డి హుజూర్ న, మే 8 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కుందూర్ రఘువీరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ నాయకులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ఇండియా కూటమి సమావేశంలో పల్లె వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కుందూర్ రఘువీరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను చేసి ప్రజల సంపదను, శ్రమను దోచి కార్పొరేట్ శక్తుల చేతిలో పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా కార్మికులు, రైతులు, పేదవాళ్లకు వ్యతిరేకంగా విధానాలను అనుసరించడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి గత ఎన్నికల ముందు రైతులను రేట్టింపు ధనవంతులను చేస్తామని రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్ర వీరారెడ్డి, సిపిఎం పార్టీ హుజూర్నగర్ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సిపిఐ జిల్లా నాయకులు కంబాల శీను, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శీను, కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ ముడం గోపిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కదిర శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అమరవీరుల త్యాగాలు మరలేనివి

## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

నడిగూడెం, మే 8, ప్రజా జ్యోతి: దేశ స్వాతంత్రం ఉద్యమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు ఎంతోమంది నాయకులు అమరులు అయిపోయారని గ్రామాలలో కూడా నీతి నిజాయితీగా పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం ఎంతో మంది ఆస్తులు పోగొట్టుకొని పార్టీ నిర్మాణం కొరకు ప్రాణ త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు బుధవారం మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ అమరవీరుల పేరున ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మావతి సందర్శించారు. అమరవీరులను గుర్తు చేసుకోవటం వారి తరపున సేవా కార్యక్రమాలు చేయటం మన అదృష్టం అన్నారు వారి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు ఉత్తమ్ పద్మావతి యువసేన తరపున స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకట్ రెడ్డి దేవబత్తిని రమేష్ మండల ఉపాధ్యక్షుడు దున్న శ్రీను మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ మండల కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ గుండు లింగరాజు, నాగవరపు రాము,నాగేశ్వరరావు దున్న నాగరాజు శ్రీనివాస్ రెడ్డి సైదిరెడ్డి రియాజ్ చారి గోపాల్ శ్రీను మాధవరావు విజయ్ దినేష్ శ్రీకాంత్ శివకృష్ణ నరేష్ రాజా భాను సందీప్ రామ్ రెడ్డి పాషా తదితరులు ఉన్నారు..



# రోడ్డు షోని విజయవంతం చేయండి

**కార్యకర్తలకు పిలుపునిచ్చిన నియోజకవర్గ ఇన్చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి**



హుజూర్ నగర్ మే 08 (ప్రజా జ్యోతి): నేడు జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రోడ్డు షోను విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్డు షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పాల్గొంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ సీట్లు సుమారుగా 10 ఎంపీ సీట్లు బి ఆర్ ఎస్ పార్టీ గెలవబోతోంది.కాంగ్రెస్ పార్టీ చేయించిన సర్వేలో ఆ పార్టీకే షాక్ తగిలేలా సర్వే నివేదిక వచ్చింది కొన్నిచోట్ల కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలో ఉండబోతుందనీ అన్నారు.మళ్లీ సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రానికి శ్రీరామరక్ష బిజెపి,కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీలైన స్థానికంగా తెలంగాణలో రెండు ఒప్పంద పార్టీలు అయినవి. తెలంగాణ వ్యాప్తంగా మాజీ సీఎం కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారు ప్రస్తుతం ప్రజలు.సిఎం రేవంత్ రెడ్డి భాషను చూసి యావత్ తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు.ఓ సీఎం హోదాలో ఉండి ఇటువంటి భాష మాట్లాడటం ఆయనకు మాత్రమే చెల్లింది.రైతు భరోసా అమలు చేయడంలో వెనకబడ్డారు... ప్రస్తుతం సీఎం కేసీఆర్ ఇస్తున్న రైతుబంధు నె మాత్రమే అమలు చేస్తున్నారు.సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు తెలంగాణలో ఎక్కడ కూడా రైతులు రోడ్డెక్కి ధర్నా చేయలేదని కాంగ్రెస్ వచ్చిన తర్వాత వడ్లుకునే దిక్కు లేక రోడ్లెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల వద్ద నుండి నేరుగా ప్రభుత్వమే వడ్లను కొనుగోలు చేసేదని,, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాక రైస్ మిల్లర్లను బ్లాక్ మెయిలింగ్ చేస్తుందని అన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రైతు భరోసా కి రైతు బంధుకి తేడా తెలియటం లేదని విమర్శించారు.బిజెపి అభ్యర్థి ఉమ్మడి నల్గొండ జిల్లా కి బిజెపి ఏం చేసిందో చెప్పి ఆ తర్వాత ఓట్లు అడగాలని అన్నారు. దేశవ్యాప్తంగా కూడా జాతీయ కాంగ్రెస్, బిజెపి యాత్ర ప్రభుత్వం మాత్రమే అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది.జాతీయ పార్టీలు అన్ని చెప్పుకుంటున్న పార్టీలు ప్రాంతీయ పార్టీలతో జతకడుతూ అధికారంలోకి వస్తున్నాయని ఇది ప్రాంతీయ పార్టీలకే ప్రమాదకరమని అన్నారు.నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలని తరలించుకుపోయే ప్రమాదం ఉందని,, కావేరి, గోదావరి నదుల అనుసంధానం సరైన నిర్ణయం కాదని అన్నారు. కృష్ణానది నీటి పంపకాల్లో ఇంతవరకు కూడా తెలంగాణ కు సరైన న్యాయం జరగలేదని అన్నారు.మోడీ ఇదంతా కూడా పైపై మెరుగు లేనని బిజెపి గ్రాఫ్ పడిపోతుంది. కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బిజెపి కాంగ్రెస్ రెండూ ఒకటే అనడానికి సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే ప్రధాన నిదర్శనమని అన్నారు... మోడీ బడే భాయ్ సిఎం రేవంత్ రెడ్డి చోటా బాయ్.వీరిద్దరి చీకటి ఒప్పందం ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.ఈ ఎన్నికల్లో విఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని తెలిపారు.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నిలబెడితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి జక్కుల నాగేశ్వరరావు అమర గౌడ్ నగేష్ రాథోడ్ ములకలపల్లి రాంబాబు టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ తదితరుల పాల్గొన్నారు.

# పార్టీలోకి ఎవరు వచ్చినా ఓకే.... కానీ షరతులు వర్తిస్తాయి

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

మిర్యాలగూడ, మే 08, ( ప్రజా జ్యోతి ): రాష్ట్రమంతా కాంగ్రెస్ పవనాలు బాగా వీచి అధికారం చేపట్టింది... బి ఆర్ఎస్ పార్టీలో రోజురోజుకీ కెసిఆర్ హవా మస్కబారిపోతుండడంతో.... ఇక పదేళ్లు కాంగ్రెస్ హవా నే కొనసాగుతుందన్న ముమ్మర ప్రచారంతో కాంగ్రెస్ లోకి వలసలు వెల్లువెత్తుతున్నాయి.... ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీ నుండి భారీ సంఖ్యలో నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకుంటున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా టిఆర్ఎస్కు అండగా నిలబడ్డ ప్రధాన నాయకత్వం అంతా కాంగ్రెస్ లోకి చేరేందుకు వువిళ్ళు ఊరుతున్నారు. కానీ నాయకత్వాన్ని మాత్రం స్థానిక కాంగ్రెస్ సీనియర్లు, ఎమ్మెల్యే సహా ఆమోదించకుండా మోకాలు అడ్డుతున్నారు. మరోవైపు అధిష్టానం వారిని చేర్చుకోవాల్సిందే అంటూ ఒత్తిడి పెంచడంతో ఈ నేపథ్యంలో నిన్నటి వరకు మౌనం దాల్చిన ఎమ్మెల్యే... అధిష్టానం నిర్ణయం శిరోధర్యమని... పార్టీలోకి ఎవరు వచ్చినా తమకేమీ అభ్యంతరం లేదంటూ... పేర్కొంటూనే... గతంలో తాము న్న పార్టీకి... పదవులకు రాజీనామా చేస్తేనే... ఆమోదిస్తామంటూ షరతు విధిస్తున్నాడు. మిర్యాలగూడలో తొమ్మిదేళ్లుగా బి ఆర్ఎస్ లో చక్రం తిప్పి, ఎమ్మెల్యే కుడి ఎడమ భుజాలుగా నిలిచిన అగ్రనాయకత్వం అంతా... కాంగ్రెస్ లో చేరేందుకు ఆలోచిస్తున్న తరుణంలో.. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి నిలబడడంతో ఇదే అదునుగా..తామంతా జానారెడ్డి శిష్యులమని, రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామంటూ బి ఆర్ ఎస్ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీకీ మద్దతిచ్చారు. వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, తదితరులుఉండగా... ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తనతో పాటు తన వర్గానికి చెందిన 12 మంది కౌన్సిలర్లతో సహా కాంగ్రెస్లో చేరేందుకు స్థానిక నాయకులను సంప్రదించకుండానే నేరుగా హైదరాబాద్ లో పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు. తమను సంప్రదించకుండా చేరిన ఈ చేరికలపై ఎమ్మెల్యే బి ఎల్ ఆర్,డి సి సి అధ్యక్షుడు శంకర్ నాయకులు, సీనియర్ నాయకులు బాహాటంగానే వ్యతిరేకించారు. కానీ కాంగ్రెస్లో ఇతర పార్టీ నాయకుల చేరికలపై బి ఎల్ అర్ తన మనసులో మాట బయట పెట్టకుండా గుంబనంగా వ్యవహరించారు. గత నాలుగు రోజుల క్రితం తన పుట్టినరోజు సందర్భంగా మనసులో మాట బయటపెడతారంటూ ప్రచారం జరిగినప్పటికీ... రెండు రోజుల తర్వాత మీడియా వేదికగా అధిష్టానం నిర్ణయం మేరకే కాంగ్రెస్లో నిర్ణయాలు ఉంటాయని, పార్టీలో ఎవరు చేరిన తమకు ఎలాంటి అభ్యంతరం లేకపోయినప్పటికీ.. వారు గతంలో ఉన్న పార్టీకి.. అనుభవిస్తున్న పదవులకు రాజీనామా చేసి వస్తేనే కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటామని తన మనసులో మాటను బయటపెట్టారు.

**షరతులకు తలవొగ్గి....నేడు రాజీనామాలకు సిద్ధం అంటున్న భార్గవ్....?**

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వ్యక్తం చేసిన షరతులకు తలవొగ్గి... మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, తన వర్గంతో కలిసి పార్టీ పదవులకే కాక... తమ కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు బుధవారం తన వర్గం అంతా కలిసి సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం కాంగ్రెస్ పెద్దలు జానారెడ్డి సమయం తీసుకుని తమ రాజీనామా పత్రాలను నేడు వారికి అందజేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ లో చేరేందుకు, ఆ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి, స్థానిక నేతలను కలుపుకొని, పార్టీ ప్రచారంలో కూడా పాల్గొనేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సన్నిహితుల నుండి వినిపిస్తుంది.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి.. నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు

**చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**కొలను శ్రీనివాస్ రెడ్డి**



చౌటుప్పల్ మే 8 ( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని తాజా మాజీ సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం అల్లాపురంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారించే నాయకుడని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్నమైన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు.ప్రతి కార్యకర్త గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ లతో కూడిన కార్డులను ప్రజలకు అందజేయాలని చెప్పారు. చేయి గుర్తుపై ఓటు వేసి చామల కిరణ్ కుమార్ అని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పురాతన దేవాలయాలను పరిశీలించిన సంబంధిత అధికారి





తిరుమలగిరి మే 8 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండలం పరిధిలోని తొండ గ్రామంలో భూస్వాముల స్వార్ధానికి గత 25 సంవత్సరాల నుండి కనుమరుగైన పురాతన దేవాలయాలను సందర్శించి ఇక్కడ ఉన్నటువంటి శిలా శాసనాలు నంది భైరవుడు శివలింగం విగ్రహాలు ఆలయానికి సంబంధించిన పిల్లర్లు పడి ఉన్నాయని ఇట్టి విషయంపై పూర్తి నివేదిక ఉన్నత అధికారులకు అందజేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకటయ్య ఓ వెంకన్న భూతం రవి కరెంట్ రవి వేల్పుల రామకృష్ణ వేల్పుల శ్రీనివాస్ పాక ఉపేందర్ గోల్కొండ సైదులు నీరేటి ప్రవీణ్ పల్లెర్ల బిక్షం తొండ గ్రామ ప్రజలు శ్రీరామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇంట్లో ఉన్న పదార్థాలతో వడదెబ్బ నుంచి తప్పించుకోవచ్చు

**గరిడేపల్లి పిఎచ్ఎన్ ప్రమీల**



గరిడేపల్లి మే 08(ప్రజా జ్యోతి): ఇంట్లో ఉన్న పదార్థాలతో వడదెబ్బ బారిన పడకుండా తప్పించుకోవచ్చునని పిఎచ్ఎన్ ప్రమీల అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని సుభాష్ నగర్ గ్రామంలో వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనం నీరసంగా ఉన్నప్పుడు లేదా బయటకు వెళ్లి వచ్చాక ఇబ్బందిగా ఉన్న పరిస్థితుల్లో ఓఆర్ఎస్ అందుబాటులో లేకున్నా తక్షణ ప్రథమ చికిత్స కొరకు ఒక గ్లాస్ నీటిలో ఒక చెంచా చక్కెర,చిటికెడు ఉప్పు కలిపి తాగించుట వలన వడదెబ్బ నుంచి తప్పించుకోవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో మేల్ అసిస్టెంట్ శ్రీనివాస్ గౌడ్, ఏఎన్ఎం అరుణ, ఆశ కార్యకర్త బూబమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావులి**

కోదాడ టౌన్ మే 8 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు పేర్కొన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం పట్టణంలోని



12,34 వార్డుల్లో కౌన్సిలర్లు గుండపునేని. నాగేశ్వరరావు, గంధం. యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి. రామారావు, డిసిసి ఉపాధ్యక్షులు పార. సీతయ్య, సీనియర్ నాయకులు మహబూబ్. జానీ, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,కౌన్సిలర్లుహొ గంధం.యాదగిరి, గుండపునేని. నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు ముత్యాలు, కాటంరెడ్డి. ప్రసాద్ రెడ్డి,అంబటికర్ర. శ్రీను,చందా.నిర్మల, నెమ్మది.దేవమని,గుండు. అనురాధ, గుండెపంగు. రమేష్, కుడుముల. లక్ష్మీనారాయణ, కాంపాటి. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై నాలుగో వార్డ్‌లో ప్రచారం

తిరుమలగిరి మే 8 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ బత్తుల శ్రీను దుంపల కృష్ణారెడ్డి కందుకూరి లక్ష్మయ్య కిస్టు నాయక్ ఉపేందర్ రాపాక సోమేశ్ వాజీర్ స్వరాజ్ ల్యాబ్ సోమేశ్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

తుర్కపల్లి మండలం, మే 08(ప్రజా జ్యోతి ): భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జయం ఫంక్షన్ హాల్లో మండల ముఖ్య నాయకుల తో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయల పనులను చేసినట్లు తెలిపారు గంధ మల్ల రిజర్వాయర్ను 1.5 టిఎంసి గా మార్చనున్నట్లు తెలిపారు ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు గడీల పాలన పోయింది ఢిల్లీ పాలన పోవాలని అన్నారు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గాలంటే కేంద్రంలో బిజెపిని ఓడించాలని అన్నారు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి ఎంపీ స్థానాలను గెలిపించి కానుకగా ఇవ్వాలని అన్నారు అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు ఎమ్మెల్యే కు ఎంత మెజారిటీ ఇచ్చారు ఎంపీకి కూడా



లక్ష మెజార్టీ ఇవ్వాలని అన్నారు రాష్ట్రంలో మొత్తం 14 ఎంపీలు గెలుస్తామని అన్నారు కార్యకర్తలు సైనికులు వాలే పనిచేసి ప్రచారాన్ని ఇంటింటికి నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి నరసింహులు జిల్లా ఉపాధ్యక్షులు ఏలగల రాజయ్య మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్రెడ్డి నాయకులు పలువుల శ్రీనివాస్ పూలపల్లి వెంకటేష్ గడ్డమీది నిఖిల్ గౌడ్ బాలు యాదవ్ సుంకరిసెట్టయ్య పాన్గల కిష్టయ్య మారగొని వెంకటేష్ గౌడ్, రాజారాం నాయక్ బొత్త రాములు సోమల వెంకటేష్ పోరెడ్డి మహిపాల్ రెడ్డి బాబు నాయక్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి వెలగల వెంకటేశ్వర్లు ఎరుకల వెంకటేష్ గౌడ్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు




## కోదాడలో బీఆర్ఎస్‌పార్టీకి షాక్



కోదాడ టౌన్ మే 8( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కి షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ షాక్ తో ఆ పార్టీ కోదాడలో కోలుకోలేని స్థాయికి చేరింది. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 28వ వార్డు కౌన్సిలర్ వంటిపులి రమా శ్రీనివాస్ సైతం పార్టీలో చేరారు. చందు నాగేశ్వరావు గత ఐదేళ్లుగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ ఆ పార్టీ అభివృద్ధికి బలపేతానికి విశేషంగా కృషి చేశారు. పార్టీ ఇచ్చిన పిలుపుల మేరకు అన్ని కార్యక్రమాలు తన నాయకత్వంలో విజయవంతం చేశారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే ఆ పార్టీ పెద్ద కు చందు నాగేశ్వరరావు మధ్య విభేదాలు కొనసాగాయి దీంతో చందు నాగేశ్వరరావు ఆ పార్టీ పెద్ద తో ఇమడలేక ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోదాడ పట్టణంలో పేరున ద్వితీయ శ్రేణి నాయకుల్లో చందు నాగేశ్వరావు ఒకరు కావడంతో బీఆర్ ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందనడంలో సందేహం లేదు. స్థానిక విభేదాలపై అధిష్టానానికి తెలియజేసిన ఫలితం లేకపోవడంతో ప్రధాన న్యాయం కోసం ఇంకా చాలామంది నాయకులు కార్యకర్తలు పార్టీలు మారడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం

## దవాఖాన బావి షెడ్డు కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**అసైన్డ్ ల్యాండ్‌కి ఇంటి నిర్మాణం అనుమతి ఇచ్చిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి**

**ఎర్ర అఖిల్ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి**



తుంగతుర్తి మే 8(ప్రజా జ్యోతి) : తుంగతుర్తి పట్టణ కేంద్రంలో 60 సంవత్సరాలకు పైబడి ఉన్న దవాఖాన బావి షెడ్డును ఒక ప్రక్క, మరొక ప్రక్కన బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతోమంది కుటుంబాలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర గల బావి అన్నారు. ఆ బావి పక్కన అసైన్డ్ ల్యాండ్ ఉన్నది అని తెలిపారు. ఆ భూమి చేతులు మారి, మరొకరు కొనుగోలు చేశారు అన్నారు.50 సంవత్సరాల తర్వాత నేడు ఇంటి నిర్మాణం చేయదలచిన వారి దగ్గర స్థానిక కార్యదర్శి డబ్బులకు దాసోహమై వారికి పర్మిషన్ ఇచ్చినట్లు విమర్శించారు. దీనితో వారు భూమి కొన్నప్పుడు మాకు బాట ఉన్నది అని మాయమాటలు చెప్తూ రాత్రికి రాత్రే దవాఖాన బావి షెడ్డును, బావి అంచును జెసిబి సహాయంతో కూల్చారు అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి, ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య,పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు బయ్యక్క తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐఎం అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించిన మైనారిటీ నాయకులు

భువనగిరి,మే 8(ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంట్ సిపిఐ ఎం పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ ను గెలిపించాలని మైనారిటీ నాయకులు ఎండీ ముబీన్ ఆధ్వర్యంలో గడప గడప కు వెళ్లి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన,వర్గాలకోసం ప్రజా సంక్షేమమే,పరమావధిగా ఎన్నో సమస్యలు పరిష్కారం చేసారని,అన్నారు బీజేపీ పార్టీ ఎప్పుడు హిందూ ముస్లిం మందిర్ మస్జీద్ పై మాట్లాడుతుందని ఏ నాడు ప్రజా సమస్యలపై కొట్లాడలేదని అటువంటి మతతత్వ పార్టీ బీజేపీ ని ఓడించి ఎప్పుడు ప్రజల్లో ఉండే సిపిఐఎం అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో జలాల్,వసీమ్,జుబెర్,ముస్తాక్,మోసిన్,సోహెల్ ఆమెర్, అఫ్ఫాన్,రసూల్ మంజూర్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం



కోదాడ టౌన్ మే 8 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా మే 8:కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు అన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం పట్టణంలోని 12 వార్డులో కౌన్సిలర్లు గుండపునేని. నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి. రామా రావు, డిసిసి ఉపాధ్యక్షులు పార. సీతయ్య, సీనియర్ నాయకులు మహబూబ్. జానీ, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,కౌన్సిలర్లుహోగంధం.యాదగిరి, గుండపునేని. నాగేశ్వరరావు,సిపిఎం నాయకులు ముత్యాలు,కాటంరెడ్డి. ప్రసాద్ రెడ్డి,అంబటికర్ర. శ్రీను,చందా నిర్మల, నెమ్మది. దేవమని,గుండు.అనురాధ, గుండెపంగు.రమేష్,కుడుముల. లక్ష్మీనారాయణ, కాంపాటి. పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

చింతలపాలెం మే 8 (ప్రజా జ్యోతి) :- నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విజయం కోరుతూ చింతలపాలెం మండల కేంద్రంలో బుధవారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులతో పాటు కమ్యూనిస్టు పార్టీ లైన సిపిఐ, సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. గడప గడపకు ప్రచారానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ సందర్భంగా చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి భారీ మెజార్టీ తో విజయం ఖాయమని ప్రతి గడపకు ప్రతి ఓటర్ కు ప్రచారం నిర్వహిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు, నిరుపేదలకు ఉచిత కరెంటు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, ప్రజలు ఆశీస్సులతో రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, రాష్ట్రంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే అభివృద్ధి సునాయాసం అవుతుంది అని అన్నారు. మెజార్టీ కోసమే ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మోర్తల సీతారెడ్డి సీపీఎం నాయకులు కందుల సుందరమౌళేశ్వర రెడ్డి, వీరబాబు, పుల్లయ్య, అంకయ్య, రామకృష్ణ రెడ్డి, మక్బూల్, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ నాయకులు, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని ఓడించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు



మోతె మే 8( ప్రజాజ్యోతి ): పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించి సిపిఎం బలపరిచిన నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలో రావి పహాడ్ గ్రామంలో నిర్వహించిన సిపిఎం మోతె పార్టీ మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై గడపగడపకు ప్రచారం నిర్వహించారు అనంతరం అయన మాట్లాడుతూ.....బిజెపి పది సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగింది ఏమీ లేదని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలే పొగ నల్లధనం తెచ్చి ప్రతి ఎకౌంట్ లో 12 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పి నేటికీ చేయలేదన్నారు.ప్రభుత్వ రంగ



సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ,అదాని లకు కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీరని నష్టం చేకూర్చిందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు . రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు స్థానంలో మనువాద రాజ్యాదేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న శానంపూడి సైదిరెడ్డి ఓడించి బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

### సిపిఎంలో చేరికలు

మండల పరిధిలోని నామవరం గ్రామానికి చెందిన కత్తుల వీరస్వామి తో పాటు పలు కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు సమక్షంలో సిపిఎం పార్టీ, ప్రజా సంఘాలలో చేరారు. వారికి ఆయన ఎర్రజెండా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు,కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, సోమ గాని మల్లయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం, నాయకులు ఎలిగే వెంక రెడ్డి, దోస పాటి శ్రీను, ఎర్రబోయిన మల్సూర్, గుగులోతు కృష్ణ, బాపనపల్లి నాగయ్య, కత్తుల వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు.